# కరెంట్ అఫైర్స్

## జాతీయం

1. గత ఆర్థిక సంవత్సరం (2018-19) నాలుగో త్రైమాసిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు ఎంత శాతంగా నమోదైంది? (ఇది గత అయిదేళ్ల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సర తొలి త్రైమాసికంలో ఎనిమిది శాతం వృద్ధిరేటు నమోదైంది. రెండో త్రైమాసికంలో ఏడు శాతానికి, మూడో త్రైమాసికంలో 6.6 శాతానికి క్షీణించింది.)

1) 6.2% 2) 6% 3) 5.8% 4) 5.6%

2. భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ ప్రజల జీవన ప్రమాణాలు, పౌష్టికాహార స్థాయి, ప్రజారోగ్యం మెరుగుదల ప్రభుత్వాల ప్రాథమిక విధుల్లో భాగమని స్పష్టీకరిస్తోంది? (వైద్యపర అవసరాల్ని మినహాయించి ప్రజారోగ్యానికి హాని చేసే మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాల్ని ప్రభుత్వాలు నిషేధించాలని ఇది సూచించింది. మాదక ద్రవ్య మహమ్మారిని మట్టుబెట్టేలా జాతీయ విధాన రూపకల్పనకు పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ ఇటీవల కోరిన నేపథ్యంలో పంజాబ్, కశ్మీర్‌ల కోసం సవిస్తృత వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.)

1) 45 2) 46 3) 47 4) 48

3. పొగమంచు తదితర కారణాలతో రైలు ప్రమాదాలు జరగకుండా నిరోధించడానికి సరికొత్త టెక్నాలజీని తెస్తున్నట్లు రైల్వే మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. దీనికి ఏ పేరు పెట్టారు?

1) త్రినేత్ర 2) విరాట్ 3) గరుడ 4) సౌరభ్

4. భారత బ్యాడ్మింటన్ జట్టు చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్‌కు ఇటీవల ఏ ఐఐటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది?

1) ఐఐటీ మద్రాస్ 2) ఐఐటీ కాన్పూర్ 3) ఐఐటీ ఖరగ్‌పూర్ 4) ఐఐటీ హైదరాబాద్

5. వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) అమలులోకి వచ్చి 2019 జులై 1 నాటికి ఎన్నేళ్లు పూర్తయ్యాయి?

1) ఏడాది 2) రెండేళ్లు 3) మూడేళ్లు 4) నాలుగేళ్లు

6. 'ఒకే దేశం.. ఒకే రేషన్ కార్డు' విధానాన్ని ఎప్పటి నుంచి అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది? (దేశవ్యాప్తంగా ఒకే రేషన్ కార్డు పథకం అమలు ద్వారా లబ్ధిదారులు దేశంలోని ఏ ప్రాంతం నుంచైనా రేషన్‌షాపుల ద్వారా నిత్యవసర వస్తువులను సబ్సిడీ ధరలకు కొనుగోలు చేయవచ్చు.)

1) 2020 జులై 1 2) 2021 జులై 1 3) 2022 జులై 1 4) 2021 జనవరి 1

**సమాధానాలు:** 1-3 2-3 3-1 4-2 5-2 6-1

## అంతర్జాతీయం

1. కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో రెండేళ్ల తాత్కాలిక సభ్యత్వానికి భారత్‌కు చైనా, పాకిస్థాన్ సహా 55 సభ్యదేశాలు గల ఆసియా పసిఫిక్ కూటమి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించింది. 2021-22 కాలానికి అయిదు తాత్కాలిక సభ్యదేశాల ఎంపిక కోసం 2020 జూన్‌లో ఎన్నికలు జరగనున్నాయి.

బి) భద్రతా మండలిలో 15 సభ్యదేశాలు ఉంటాయి. వీటిలో అయిదు శాశ్వత సభ్యదేశాలు, మిగిలిన 10 తాత్కాలిక సభ్యదేశాలు. శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యాలకు వీటో అధికారం ఉంటుంది. తాత్కాలిక సభ్యదేశాల పదవీకాలం రెండేళ్లు.

సి) ఆఫ్రికన్, ఆసియన్ దేశాలకు అయిదు, తూర్పు యూరోపియన్ దేశాలకు ఒకటి, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలకు రెండు, పశ్చిమ యూరోపియన్, ఇతర దేశాలకు రెండు చొప్పున 10 తాత్కాలిక సభ్యదేశాలను కేటాయించారు. ఏటా అయిదు తాత్కాలిక సభ్యదేశాలను ఐరాస సాధారణ సభ ఎన్నుకుంటుంది.

డి) 1950-51, 67-68, 72-73, 77-78, 84-85, 91-92, 2011-12 మధ్య కాలాల్లో భారత్ తాత్కాలిక సభ్యదేశంగా ఏడుసార్లు ఎన్నికైంది.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**2.** ఏ ఆసియా దేశంలో 43 ఏళ్ల అనంతరం ఇటీవల మళ్లీ ఉరిశిక్ష అమలుకు దేశాధ్యక్షుడు ఆదేశాలు జారీచేశారు? (1976 జూన్‌లో చివరిసారిగా ఈ దేశంలో ఉరిశిక్ష అమలు చేశారు. దేశంలో శరవేగంగా విస్తరిస్తున్న నార్కోటిక్స్ అనుబంధ నేరాలపై కఠిన వైఖరి ప్రదర్శించేందుకు డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో నలుగురు దోషులకు ఉరిశిక్ష అమలు చేయాలని దేశాధ్యక్షుడు తాజాగా నిర్ణయించారు.)

1) శ్రీలంక 2) నేపాల్ 3) మలేషియా 4) సింగపూర్

**3.** 'మిస్ యూనివర్స్ ఆస్ట్రేలియా-2019' కిరీటాన్ని గెల్చుకున్న భారతీయ మహిళ ఎవరు? (కర్ణాటకలో జన్మించి ఆస్ట్రేలియాలో స్థిరపడిన ఈ యువతి ఈ ఏడాది మిస్ యూనివర్స్ పోటీల్లో ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించనున్నారు.)

1) ఉషా టక్కర్ 2) ప్రియా సెర్రావ్ 3) గౌరీ ముంజల్ 4) ప్రీతి కేల్కర్

**4.** ఓపెన్ శకంలో (1968 నుంచి) వింబుల్డన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించిన పిన్న వయస్కురాలిగా (15 ఏళ్ల 122 రోజులు) అరుదైన రికార్డు నెలకొల్పిన కోరిగాఫ్ ఏ దేశానికి చెందిన టెన్నిస్ క్రీడాకారిణి? (ఈ బాలిక తాజా వింబుల్డన్ టోర్నీలో తొలి రౌండ్‌లో అమెరికా దిగ్గజం వీనస్ విలియమ్స్‌పై నెగ్గి సంచలనం సృష్టించింది. రెండు, మూడు రౌండ్‌లలో కూడా నెగ్గిన కోరిగాఫ్ నాలుగో రౌండ్‌లో వింబుల్డన్-2019 మహిళల సింగిల్స్ విజేత సిమోనా హలెప్ చేతిలో ఓడిపోయింది)

1) జర్మనీ 2) ఇంగ్లండ్ 3) అమెరికా 4) బెల్జియం

**సమాధానాలు:** 1-4 2-1 3-2 4-3

## రాష్ట్రీయం

**1.** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఈయన ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగనున్నారు)

1) ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి 2) ప్రొఫెసర్ జేఎస్‌వీ ప్రసాద్

3) ప్రొఫెసర్ ఆర్. నీలాంబర నాయుడు 4) ప్రొఫెసర్ షేక్ మొయినుద్దీన్

**2.** అంతర్రాష్ట్ర వ్యవహారాల సలహాదారుడిగా తెలంగాణ ప్రభుత్వం ఎవరిని నియమించింది?

1) టంకశాల అశోక్ 2) అల్లం నారాయణ 3) బీఎస్ రాములు 4) బుర్రా వెంకటేశం

**3.** కింది అంశాల్లో సరైనవాటిని గుర్తించండి.

ఎ) 32వ అంతర్జాతీయ విత్తన పరీక్షా సంస్థ సదస్సు (ఐఎస్‌టీఏ- ఇంటర్నేషనల్ సీడ్ టెస్టింగ్ అసోసియేషన్)ను 2019 జూన్ 26 నుంచి జులై 3 వరకు హైదరాబాద్‌లో నిర్వహించారు.

బి) 32వ 'ఇస్టా' సదస్సు ప్రధాన ఇతివృత్తం (థీమ్)గా 'మారుతున్న ప్రపంచంలో విత్తన సాంకేతికత, నాణ్యత' (సీడ్ టెక్నాలజీ అండ్ క్వాలిటీ ఇన్ ఎ ఛేంజింగ్ వరల్డ్) అనే అంశాన్ని ప్రకటించారు.

సి) ఇస్టా సదస్సును ఆసియా ఖండంలో నిర్వహించడం ఇదే తొలిసారి. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాష్ చౌధరి 32వ ఇస్టా సదస్సును ప్రారంభించారు.

డి) దేశంలో మొదటిసారిగా 1966లో విత్తన చట్టాన్ని రూపొందించారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**4.** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సీపీఆర్‌వో)గా ఎవరు నియమితులయ్యారు? (ఈయన జగన్ రాజకీయ ప్రస్థానం, పాదయాత్రకు సంబంధించి సమగ్ర వివరాలతో 'అడుగడుగునా అంతరంగం' అనే పుస్తకాన్ని రాశారు.)

1) మొవ్వ రాంబాబు 2) నేతి గణేష్ 3) పూడి శ్రీహరి 4) జ్వాలా కల్యాణ్

**5.** 2019 మార్చి చివరి నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పులు మొత్తం ఎంతకు చేరుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు? (2014 జూన్ 2 నాటికి తెలంగాణ అప్పులు రూ. 69,517 కోట్లుగా ఉన్నాయి.)

1) రూ. 1,60,239 కోట్లు 2) రూ. 1,70,239 కోట్లు

3) రూ. 1,80,239 కోట్లు 4) రూ. 1,90,239 కోట్లు

**6.** ఏపీలో గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు, చేపట్టిన ప్రాజెక్టులు, అమలు చేసిన కార్యక్రమాలు, అప్పట్లో చేసుకున్న ఒప్పందాలు, కాంట్రాక్టుల వంటి అంశాలన్నింటినీ సమీక్షించి ఎక్కడెక్కడ అక్రమాలు చోటుచేసుకున్నాయో వెలికితీసి, చర్యలపై తగిన సిఫార్సులు చేసేందుకు ఎంతమంది మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది?

1) ముగ్గురు 2) నలుగురు 3) అయిదుగురు 4) ఆరుగురు

**సమాధానాలు:** 1-1 2-1 3-4 4-3 5-3 6-3

## ఇతరాలు

**1.** నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (ఎన్ఐటీఐ - నీతి ఆయోగ్) సీఈఓ అమితాబ్ కాంత్ పదవీ కాలాన్ని కేంద్రం ఎప్పటి వరకూ పొడిగించింది?

1) 2020 జూన్ 30 2) 2021 జూన్ 30

3) 2021 డిసెంబరు 31 4) 2022 జూన్ 30

**2.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) భారత్‌లో నిఘా సమాచారాన్ని సేకరించే ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) నూతన అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి అర్వింద్ కుమార్ నియమితులయ్యారు.

బి) విదేశాల నుంచి నిఘా సమాచారాన్ని సేకరించే రిసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సామంత్ కుమార్ గోయల్ నియమితులయ్యారు.

సి) ప్రధాని మోదీ నేతృత్వంలోని కేబినెట్ నియామకాల కమిటీ ఈ నియామకాలు చేసింది. ఈ ఇద్దరి పదవీ కాలం రెండేళ్లు.

డి) సామంత్ 1984 బ్యాచ్ పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి. జమ్ముకశ్మీర్‌లో పుల్వామా ఉగ్రదాడులకు ప్రతిగా చేపట్టిన బాలాకోట్ వైమానిక దాడుల ప్రణాళికలు రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే, ఉరీ ఉగ్రదాడులకు ప్రతీకారంగా 2016 సెప్టెంబరు 29న నియంత్రణ రేఖ వెంబడి ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం చేపట్టిన సర్జికల్ దాడుల పథక రచనలోనూ ముఖ్య భూమిక పోషించారు.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**3.** 'గావ్ కనెక్షన్' అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంత శాతం మంది రైతులకు రుణ పథకాలు అందడంలేదు? (నివేదికలోని ముఖ్యాంశాలు: 48 శాతం రైతు కుటుంబాలు తమ పిల్లలను వ్యవసాయానికి దూరంగా ఉంచాలని నిర్ణయించాయి. 43.6 శాతం మంది రైతులు పంటకు సరైన మద్దతు ధర అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు)

1) 29% 2) 39% 3) 49% 4) 59%

**సమాధానాలు:** 1-2 2-4 3-4

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**